విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 7, డిసెంబర్ 2024

భూ కబ్జాలపై ధైర్యంగా ఫిర్యాదు చేయండి ..

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో వైసీపీ నాయకుల భూకబ్జాలకు బలైన బాధితులు ఎవరైనా సరే.. ధైర్యంగా ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం రూరల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఆర్డీవో, తహసిల్దార్‌తో పాటు ఇతర రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఎక్కువగా భూ అక్రమణాలకు సంబంధించిన ఫిర్యాదులు రావడంతో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ గతంలో కబ్జాలపై బయటకు చెప్పాలంటే భయపడే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కొక్కరు బయటికి వచ్చి ఫిర్యాదు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో భూకబాలపై ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నారని.. ఎంతటి వారైనా సరే వారిని జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ.. మీ సమస్యలను తీర్చడానికి మీ భూమి-మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా రాష్ట్ర ప్రభు త్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి సందేశాన్ని పంచాయతీ సెక్రెటరీ చదివి వినిపించారు. ఆర్డీఓలు కేశవ నాయుడు, డిపిఎం ఆనంద్, అర్బన్ తాసిల్దార్ హరిబాబు, ఎంపీడీవో దివాకర్, సర్పంచ్ ఉదయభాస్కర్, ఎంపీటీసీ ఆశాజ్యోతి, పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

జెసి శివ్ నారాయణ్ శర్మ

విశాలాంధ్ర-అనంతపురం: భారత రాజ్యాంగ నిర్మాత , భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులతో కలిసి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారు రచించిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, దిక్సూచి అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత దేశానికి ఉపయోగపడేలా సన్మార్గంలో నడవాలని, కుల, మత రహిత ఆధునిక భారతదేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనివని, అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయిందన్నారు. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి సూర్య ప్రతాపరెడ్డి, సూపరింటెండెంట్ వెంకటలక్ష్మి, వివిధ సంఘాల నాయకులు, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్‌శాఖ ప్రతిష్ట పెంచుదాం

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం 62వ హెూంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా సాయుధ హెూంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... 1940 దశకంలో వలంటీర్ వ్యవస్థగా ఏర్పాటైన హెూంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసుశాఖలో కీలకంగా ఉంటుందన్నారు. పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా డ్రైవర్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, కంప్యూటర్ ఆపరేటింగ్... ఇలా చాలా రకాల విధుల్లో హెూంగార్డుల పాత్ర కీలకం అని పేర్కొన్నారు. పనికి తగ్గట్టు రివార్డులు, ప్రశంసలు ఉంటున్నాయి అని పేర్కొన్నారు. జిల్లాలో మునుపెన్నడూ లేని విధంగా పోలీసులతో పాటు హెూంగార్డుల పిల్లల చదువుల ప్రోత్సాహంలో భాగంగా మెరిట్ స్కాలర్ షిప్పులు అందజేశాము అన్నారు. పోలీసు యూనిఫాం ధరిస్తున్నందుకు మనమంతా గర్వపడాలన్నారు. పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా సమిష్టిగా క్రమ శిక్షణతో పని చేయాలన్నారు. హెూంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని ప్రత్యేకించి హెూంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలపె ఎస్పీ ప్రత్యేకంగా దర్బార్ నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా పోలీసుశాఖ వడ్డీ లేకుండా హెూంగార్డులకు ఇచ్చే రుణాలను అధికం చేయాలని, కాంట్రాక్టు/అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల తరహాలో పి.ఎఫ్ వర్తింపజేయాలని, పదవీ విరమణ పొందేరోజున మిగితా హెూంగార్డుల శాలరీ నుండీ ఇచ్చే మొత్తాన్ని పెంచాలని, ఐ.డి కార్డులు జారీ చేయాలని... ఇలా వివిధ సమస్యలపై పిటీషన్లు ఇచ్చారు. త్వరితగతిన పరిష్కారం చూపుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేష్, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు శ్రీకాంత్, శేఖర్, ఆర్ఐ రాముడు, ఆర్ ఎస్ఐలు జాఫర్, మగ్బూల్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు న్యాయం చేయండి

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ వినతి

విశాలాంధ్ర-అనంతపురం : మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌కి శుక్రవారం వినతిపత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి మున్సిపల్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో రెండు,మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు తక్కువ వేతనాలతో కుటుంబాన్ని పోషించుకోలేక, పిల్లలను చదివించుకోలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2014 సం,, నుండి 2019 సం,, వరకూ అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికులలో భేదాలు లేకుండా అందరికీ సమానంగా వేతనాలు పెంచారన్నారు. అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు అందేవి, కానీ 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం విభజించు పాలించు పద్ధతిలో మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను, ఇంజనీరింగ్ కార్మికులను విడదీసి ఒక్కో రంగానికి ఒక్కో విధంగా వేతనాలు ఇచ్చారన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు రూ.21 వేల వేతనం, ఇంజనీరింగ్ కార్మికులకు మాత్రం రూ.15 వేల వేతనం ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా పూర్తిగా నిలిపివేశారన్నారు. చాలా మంది కార్మికులు 60 సం,,రాలు పూర్తిఅయిన కార్మికులు వారి కుటుంబానికి కూడా ఆ ఉద్యోగం ఇవ్వక వారిని రోడ్డు పాలు చేశారన్నారు. మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య కార్మికులు ఎంత ముఖ్యమో ఇంజనీరింగ్ కార్మికులు అంతే ముఖ్యమన్నారు. నగరానికి మంచి నీళ్ళు, కరెంటు, పార్కుల పరిశుభ్రత, ఆఫీస్ స్టాఫ్,వర్కు ఇన్‌స్పెక్టర్లు డ్రైవర్లు ఇలా ప్రధానమైన పనులు చేస్తున్నారన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో పాటు 21 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు, కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,కోశాధికారి వేణుగోపాల్, సమితి సభ్యులు నాయుడు, నాయకులు శ్రీరాములు, సరస్వతి,యశోద పాల్గొన్నారు.

విద్యాసంపన్నుడు అంబేద్కర్‌కు ఘన నివాళి

సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య

విశాలాంధ్ర-శింగనమల : పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి డి.పెద్దయ్య ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచంలోనే విద్యాసంపన్నుడని, ఆయన జీవితాంతం ప్రజల కోసమే శ్రమించాడని కొనియాడారు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడని, న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడన్నారు. 1990లో కేంద్ర ప్రభుత్వం భారత రత్నను ఆయనకు మరణాంతరం ప్రకటించిందన్నారు, భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దన్న, బాలు, సురేంద్ర, దేవుడు,బాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు,

గ్రామాల్లో తక్షణమే ఉపాధి పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: జిల్లాలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి టి.రంగయ్య, బి.కేశవరెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయం వద్ద శుక్రవారం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులు లేక అనేకమంది పేదలు ఇతర ప్రాంతాలకు వలసలకు పోయి అనేక రూపాలలో ప్రమాదాలకు గురై చాలామంది కుటుంబాలు రోడ్డున పడుతున్నారన్నారు. కొద్ది రోజుల కిందట పుట్లూరు మండలం నుంచి ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం పోయి తిరిగి వస్తున్న సమయంలో దాదాపు 7 మంది దాకా రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఇలా సొంత గ్రామాల్లో ఉపాధి లేక ఎంతో మంది ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతూ కాల యాపన చేస్తూ పత్రికలకే పరిమితమై పరిపాలన సాగిస్తున్నదని మండిపడ్డారు.. అనంత కరువు జిల్లాలో వెంటనే ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు, కార్యదర్శి నారాయణరెడ్డి వీటి.రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహా సభలకు పయనం

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ఢిల్లీలో 9వ తేదీ వరకు జరిగే అఖిల భారత మహిళా సమాఖ్య సభలకు ప్రతినిధులుగా అనంతపురం జిల్లా నుండి శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఇందులో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శి పార్వతీ ప్రసాద్, అన్నగిరి పద్మావతి,కె.ఆర్.కె సుజాత మరికొం దరు ప్రతినిధులుగా హాజరౌతున్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని మదేనహళ్లి గ్రామంలో శుక్రవారం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రాణాంతక డెంగీ, మలేరియా వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని హీరేహల్ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డా శ్రవణ్ కుమార్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మదన హళ్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. దోమల లార్వా నివారణకు నిల్వ నీటి లోను డ్రేనేజీ కాల్వలో అబెట్ మందును పిచికారి చేయించారు. ఇంటి పరిసరాల్లో వాడి పడేసిన కొబ్బరిచిప్పలు, ప్లాస్టిక్ గ్లాసులు, టైర్లు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో చూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఎచ్‌ఈఓ రాజశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ శాంతకుమారి, సర్పంచ్,ఏఎన్ఎం పార్వతి, ఎంఎల్ ఎచ్‌పీ భువనేశ్వరి,హెల్త్ అసిస్టెంట్స్ శివ, గురునాథ్ పాల్గొన్నారు.

బి యాలేరులో గ్రామసభ

విశాలాంధ్ర-ఆత్మకూరు : మండలంలోని బి యాలేరు గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సులు మొదలయ్యాయి. భూమి సమస్యలు ఉంటే రైతులు అర్జీలు ఇస్తే పరిష్కరిస్తామని మండల కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు. డిసెంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 30వ తేదీ వరకు మండలంలో అన్ని రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీనాయక్, ఎంపీడీవో లక్ష్మి నరసింహ, డిప్యూటీ తాసిల్దార్ బాలమ్మ, డిటి నాగమణి, టీడీపీ నాయకులు. శశాంక్ బాబూ, పాల్గొన్నారు.

భూరీసర్వే.. ఇబ్బందులు సరిచేయండి..

విశాలాంధ్ర-రాప్తాడు: గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో అరకొరగా భూ సర్వే చేసినా రైతులకు నేటికీ సర్వే నెంబర్లు కేటాయించలేదని, ఆన్‌లైన్‌లో 1-బి, అడంగల్ కూడా రావడం లేదని పలువురు రైతులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. బొమ్మేపర్తి గ్రామంలో శుక్రవారం తహశీల్దార్ పి.విజయకుమారి, రీసర్వే డీటీ కృష్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. ఆర్డీఓ కేశవనాయుడు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రూప్లా నాయక్ మాట్లాడుతూ గ్రామంలోని భూ సమాచారం రికార్డులను సరిచూసుకొని ఏమైనా తేడాలుంటే అక్కడిక్కడే పరిష్కరిస్తారని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ ఇస్మాయిల్, ఆర్ఐ కరుణాకర్, వీఆర్ఓలు పాల్గొన్నారు.

హెచ్ఐవి, ఎయిడ్స్‌ను కట్టడి చేద్దాం..

విశాలాంధ్ర-శెట్టూరు: ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు జిల్లా హెచ్ఐవి, రీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి ఎయిడ్స్‌పై శెట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన, ర్యాలీ నిర్వహించారు. రీడ్ సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ తరుణ్ సాయి మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల చిన్నచూపు చూడరాదని తెలిపారు. క్షయ, సుఖ వ్యాధులు. చికిత్స గురించి ఏఆర్‌టి మందులు, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గాయత్రి ఏఎన్‌యం అనసూయమ్మ వరలక్ష్మి, పాల్గొన్నారు.

ప్రజల భూములకు రక్షణ కల్పిస్తాం

ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

విశాలాంధ్ర-కణేకల్లు: ప్రజల భూములకు రక్షణ కల్పించే విధంగా మీ భూమి మీ హక్కు అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు.మండలంలోని 43, ఉడేగోళం గ్రామంలో శుక్రవారం మీ భూమి మీ హక్కు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం ప్రజారక్షణ కోసం కూటమి ప్రభుత్వం శ్రమిస్తున్నదన్నారు. రాష్ట్రంలో రోడ్లు అభివృద్ధి పనులతో పాటు ప్రజల హక్కులను రక్షణ కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రద్దు చేశామన్నారు. మీ భూమి మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రామింగ్ యాక్ట్‌ను ప్రవేశపెట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ పని కుమార్, ఎస్సై నాగమధు, కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప. ఆనంద రాజులు, ఎస్ కే మల్లికార్జున , జయరాము చౌదరి, నరేంద్రబాబు, రుద్రముని, కవిటు మాబు, మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.

అందరి హృదయాల్లో నిలిచిన అంబేద్కర్ ..

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు. అంటరానితనం వివక్షపై అలుపెరుగని పోరు చేసిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి అనంతపురం ఎంపీ శ్రీ అంబిక లక్ష్మీనారాయణ నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మార్గము చూపిన మహెూన్నతుడు అంబేద్కర్ చేసిన మేలు భూమిపై సమాజం వున్నంత వరకు అందరి హృదయాల్లో నిలచిపోతాడన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రంలోని ప్రజలందరికీ సమన్యాయంతో కూడిన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. అంబేద్కర్ పురుషులతో పాటు స్త్రీలకు కూడా రాజ్యాంగంలో సమాన హక్కులు, అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. కూటమి పార్టీలకు చెందిన నాయకులు వివిధ దళిత గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో..

కణేకల్లులో..

డి.హీరేహాళ్‌లో..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. పేదల సమక్షంలో ఎంపిడిఓ కార్యాల యంలో ఎంపిడిఓ దాస నాయక్ ఆధ్వర్యంలో బలరాం, వెంకటేష్, రాఘవన్, నారాయణస్వామి, కిరణ్ నివాళులర్పించారు.

యాడికి జడ్పీ హైస్కూల్లో ..

నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రావణి

విశాలాంధ్ర-బుక్కరాయసముద్రం: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని బుక్కరాయ సముద్రంలో ఆయన విగ్రహానికి సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

అంబేద్కర్ ఆశయాలను అనుసరిద్దాం

విశాలాంధ్ర-శెట్టూరు: అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని దళిత యువ నాయకుడు ఎమ్మెస్ రాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం యువకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే రాజ్యాం గాన్ని అందించిన అంబేద్కర్ ఆలోచనలు ఉన్నతమై నవి అన్నారు. బోయ తిప్పేస్వామి, హనుమంతప్ప కిష్టప్ప, క్రాంతి, ప్రవీణ్ కుమార్, మీసేవ బాబు, మహేష్, పడమటి మారుతి పాల్గొన్నారు.

ఆహార కల్తీపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-రాయదుర్గం: ఆహార కల్తీ నిల్వలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని రాయదుర్గం సామాజికకార్యకర్త బిఎం నాదే ఆలీ నాదల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆహార కల్తీ నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఆహార పదార్థాలలోనూ పంటలకు వేసే మందులో కృత్రిమ రసాయనాలు, రంగులు వాడటం వలన క్యాన్సర్, జీర్ణకోశ వ్యాధులతో పాటు ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు తెలియజేస్తున్నారన్నారు. ప్రజలందరు కల్తీ ఆహారం మోసపూరిత పకటన పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వస్తువుల నాణ్యత పట్ల రాజీ పడవద్దని సూచించారు.

మరుగుదొడ్లు కలిగి ఉండాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉరవకొండలో గ్రామ అభ్యుదయ సొసైటీ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఎల్ఎన్, డ్రైవర్, శివరామిరెడ్డి కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సంస్థ చైర్మన్ అనంతగిరి మాట్లాడుతూ ఉరవకొండ మండలాన్ని ఓడిఎఫ్ రహిత మండలంగా తీర్చి దిద్దాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారమన్నారు. ఆడపిల్లలు, మహిళలు మరుగుదొడ్లను ఉపయోగించడం సురక్షితమని అన్నారు. మరుగుదొడ్ల లీకేజీలను అరికట్టడంతో పాటు కొత్త మరుగుదొడ్ల మంజూరుకు గ్రామీణ నీటి సరఫరా విభాగం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ అభ్యుదయ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర, గోవిందప్ప, అఖిల్, విజయ్ కుమారి మూర్తి, ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట....

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది.ముందుగా లక్ష్మి నరసింహ స్వామి మూల విరాట్‌కి ప్రాణప్రతిష్ట కార్యక్రమం, కళ్యాణ మహెూత్సవం, పుష్పభిషేకం ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహిం చారు. చుట్టుపక్కల గ్రామల నుండి అధిక సంఖ్యలో ప్రజలు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కలు తీర్చు కున్నారు. ఆలయ అర్చకులు బ్రహ్మేంద్ర స్వామి లక్ష్మీ నరసింహ దేవాలయం నూతనంగా విగ్రహ ప్రతిష్ట శాస్త్రోక్తంగా నిర్వహించారు.

రెవెన్యూ సదస్సులు ఉపయోగకరం

విశాలాంధ్ర-బుక్కరాయసముద్రం : మండల పరిధిలోని జంతలూరు, చెన్నంపల్లి గ్రామాల్లో శుక్రవారం మండల రెవెన్యూ శాఖ సిబ్బంది రెవెన్యూ సదస్సును నిర్వహించారు. తహసిల్దార్ పుణ్యవతి మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను గ్రామ ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూమికి సంబంధించిన సమస్యలే కాకుండా గ్రామంలో ఏ సమస్య ఉన్నా చెప్పాలనుకునేవారు అర్జీ రూపంలో ఇవ్వాలన్నారు. ఈ సదస్సులో డిప్యూటీ తాహసిల్దార్లు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

55అంశాలతో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-పామిడి : మండలంలోని జి.కొట్టాల గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సును అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసీల్దార్ మాట్లాడుతూ రైతులు గ్రామంలో ఉన్న భూమి సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా 55 అంశాలపై సమస్యల పరిష్కారానికి సంబంధించిన అర్జీలు దాఖలు చేసుకోవచ్చు అన్నారు. శాంతియుతంగా రైతులు ఒకరినొకరు సహకరించుకొని సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దారు లక్ష్మీనారాయణరెడ్డి, రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ విజయ్, మండల సర్వే మురళీధర్, వీఆర్వో, పాల్గొన్నారు.

క్రీడా మైదానం మంజూరు చేయండి

విశాలాంధ్ర-రాప్తాడు : రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడా మైదానం మంజూరు చేయాలని నేడు రాప్తాడులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి హాజరవుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీతను విద్యార్థులు, రాప్తాడు గ్రామస్తులు విద్యార్థులు వేడుకుంటున్నారు. క్రీడల ఖిల్లాగా పేరొందిన రాప్తాడు జెడ్పీ హై స్కూల్లో 3 నుంచి 10వ తరగతి వరకు 472 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇక్కడ కబడ్డీ, ఖోఖో క్రీడను ఎక్కువ ఆస్వాదిస్తారు. ఈ పోటీల్లో జాతీయస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి దాదాపు 100 మంది దాకా పీడీలు, ఉపాధ్యాయులు, పోలీసు ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. అయితే ఈ పాఠశాలలో క్రికెట్ ఆడేందుకు క్రీడాకారులు ఉత్సాహం కనబరుస్తున్నా క్రీడా మైదానం లేకపోవడంతో పొలాల్లో, ఖాళీ స్థలాల్లో సెలవు దినాల్లో ఆడుకుంటున్నారు. క్రికెట్ నేర్పించేందుకు వసతులు లేకపోవడంతో పీడీలు కూడా ఏమి చేయలేని పరిస్థితి. గత వైసిపి ప్రభుత్వంలో సెరికల్చర్ కార్యాలయ ఆవరణలో ఐదు ఎకరాలు కేటాయిస్తామని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చినా కూడా అది నెరవేరకపోవడంతో క్రీడాకారులు ఏమీ చేయలేని పరిస్థితి. గతంలో రాప్తాడు హైస్కూల్‌కు దాదాపు 5 ఎకరాలు స్థలం ఉన్నట్లు రికార్డులు ఉన్నా ఇప్పుడు కేవలం రెండు ఎకరాల వరకు మాత్రమే ఉన్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న తరగతి భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. పాఠశాల తరగతులు జరుగుతున్న నూతన భవనాలకు విద్యార్థుల భద్రతారీత్యా గ్రిల్, రెయిలింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

నెరవేరిన సీఎం హామీ

నేమకల్లు గ్రామానికి ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామ పర్యటనలో సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు వారంలోపే ఆర్టీసీ బస్సు సర్వీసును శుక్రవారం ప్రారంభించారు. గత నెల 30న చంద్రబాబునాయుడు నేమకల్లు గ్రామానికి వచ్చిన సందర్భంలో బస్సు నడపాలని గ్రామస్థులు కోరగా శుక్రవారం బస్సు సౌకర్యాన్ని అధికారులు కల్పించారు. నేమకల్లు గ్రామంలోని ఆంజనేయస్వామికి పూజలు, నిర్వహించి బస్సు సర్వీసును ప్రారంభించారు. బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఆర్టీసీ రీజనల్ చైర్మెన్ పూల నాగరాజుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. రాయదుర్గం నుండి కణేకల్లు క్రాస్, ఎల్బీనగర్, ఉద్దేహాళ్, బొమ్మనహాళ్ గ్రామాల మీదుగా నేమకల్లుకు చేరుకుని తిరిగి నేమకల్లు క్రాస్, బెంచ్ కొట్టాల మీదుగా బళ్లారికి వెళుతుందని రాయదుర్గం డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గాలి బసప్ప, బెల్లి హనుమంతరెడ్డి, గాదిలింగ, రమేష్, జనసేన మండల కన్వీనర్ శివరాజ్, జనసేన పార్టీ నాయకులు గొల్ల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్‌లో పివికెకె విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న పాలిటెక్ ఫేస్ట్ -2024లో పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మూడు నమూనాలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 1.రీట్రోఫిటింగ్ పద్ధతులు దాని భద్రత, కార్యాచరణ లేదా పనితీరును మెరుగుపరచడానికి ఇప్పటికే ఉన్న భవనాన్ని సవరించడం లేదా అప్గ్రేడ్ చేయడం 2. గ్రానైట్ దుమ్ము మరియు సిమెంట్ ఇటుక వ్యర్థాలను జోడించడం ద్వారా నల్ల పత్తి నేల బలాన్ని మెరుగుపరచడం, వైర్లెస్ ఐఓ టి బోర్వెల్ రెస్క్యూ రోబోట్ సిస్టమ్. వైర్‌లెస్ ఐఓటి బోర్వెల్ ప్రమాదాలు సాధారణంగా బోర్లు తెరవకుండా తెరవడం వల్ల చిక్కుకుపోయిన పిల్లలను రక్షించడం. శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా శ్రీ పల్లె వెంకట కృష్ణ కిషోర్ ఉత్తమ పరిశోధనలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల పిన్సిపాల్ డా.జి.యస్.యస్ వైభవ్ పాల్గొన్నారు.

జయపురంలో వేగవంతంగా సిసి రోడ్డు పనులు..

విశాలాంధ్ర-కూడేరు : చోళ సముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని జయపురం గ్రామంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులకేశవ్ టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాలతో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి పిలుపుమేరకు గ్రామంలో సిసి రోడ్డు పనులు వేగవంతంగా చేపట్టామని సర్పంచ్ వడ్డే రమాదేవి, వడ్డే రాజు తెలియజేశారు, శుక్రవారం సిసి రోడ్డు పనులకు, భూమి పూజ చేసి ప్రారంభించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 7, డిసెంబర్ 2024

హోంగార్డుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

ఎస్పీ రత్న ..

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎస్పీ రత్న అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 62 వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హోంగార్డుల సాయుధ ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. శాంతికి చిహ్నంగా ఎస్పీ పావురాలను ఎగురవేసి ప్రసంగం ప్రారంభించారు. జిల్లాలో పోలీసులతో కలిసి హోంగార్డుల సేవలు అమోఘమని ఎస్పీ కొనియాడారు. 1946 దశకంలో వలంటీర్ వ్యవస్థగా ఏర్పాటైన హోంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసు శాఖలో కీలకంగా మారిందన్నారు. సాధారణ డ్యూటీల మొదలు పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా డ్రైవర్లు, ట్రాఫిక్ క్రమబద్ధీ కరణ, నేరాల నియంత్రణ, కంప్యూటర్ ఆపరేటింగ్... ఇలా చాలా రకాల విధుల్లో హోంగార్డుల పాత్ర కీలకమన్నారు. పనికి తగ్గట్టు రివార్డులు, ప్రశంసలు ఉంటున్నాయి. జిల్లాలో పోలీసులతో పాటు హోంగార్డుల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టామని తెలిపారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం హోంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విజేతలకు మెమొంటోలు, ప్రశంశా పత్రాలు, అందజేశారు. ఈ కార్యక్రమం వ్యాఖ్యాతగా ఆర్ఎస్ఐ వీరన్న ప్లటూన్ కమాండర్ గోపాల్ నాయక్ వ్యవహరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఎస్బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఏఆర్ ఆర్ఐలు మహేష్, వలి, రవికుమార్, ఎస్బిఎస్ఐ ప్రదీప్‌కుమార్, ఆర్ఎస్ఐలు వెంకటేశ్వర్లు, వీరన్న, ప్రదీప్ సింగ్, జిల్లాలోని హోంగార్డులు, ఏ.ఆర్ పోలీసులు పాల్గొన్నారు.

చుక్కల భూముల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి ..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలో నెలకొన్న చుక్కల భూముల సమస్యలను పరిష్కరించి తక్షణమే అవి రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని శుక్రవారం మండల స్థానిక ఆర్డిటి కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో మండల సిపిఐ నాయకులు తాసిల్దార్ నారాయణస్వామికి వినతి పత్రం అందించారు. మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ పార్టీ స్థానిక నాయకులు తిప్పయ్య, ఆ దెబ్బ, చల్లా శంకర, గంగిరెడ్డి పల్లి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ : నియోజకవర్గం కేంద్రంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి అధికారులు, కూటమి నాయకులతో కలిసి పూల మాల వేసి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాంగంలో హక్కులు కల్పించి రిజర్వేషన్లు కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. ప్రజల మనోభావాలకు అనుకూలంగా రాజ్యాంగాన్ని రచించి పేద ప్రజల మనుగడ కోసం కృషి చేసిన అంబేద్కర్ సేవలు చిరస్మరనీయం అని కొనియాడారు. కొనియాడారు మంత్రితో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

చిలమత్తూరు రూరల్‌లో..

ఓబులదేవర చెరువలో..

నంబులకుంటలో..

కొత్తచెరువులో

విశాలాంధ్ర-లేపాక్షి: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం ఉదయం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఘనంగా జరుపుకున్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిక అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు ఎంఆర్. నరసింహులు, జిఎస్.నరసింహులు, పులమతి నారాయణ, బస్టాండు నారాయణ నవీన్, ఎం.శివ గోవిందు మారేష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహా పోతా వేడుకలు...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శివానగర్లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప విగ్రహ పూత వేడుకలు గురుస్వామి విజయకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా శిష్య బృందం నిర్వహించారు. ఇటీవలే గురుస్వామి ఆధ్వర్యంలో పంచలోహ విగ్రహ తయారీకి భిక్షాటన చేసి ధర్మవరం పట్టణ, గ్రామీణ ప్రాంత భక్తాదుల నుండి విరివిరిగా విరాళాలు స్వీకరించారు. 200 కిలోల వరకు పంచలోహం వాడినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి హాజరయ్యారు. ముఖ్య అతిథులు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. గురు స్వామి చేపట్టిన ఈ కార్యక్రమం అందరిని భక్తి భావనలో ముంచిందని, ఎల్లప్పుడూ మా సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. తదుపరి అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం కేరళ డ్రమ్స్ వాయిద్యాలు, అయ్యప్ప స్వామి సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ధర్మవరం జడ్జి దెబ్బతులు స్వామివారి పూజలో పాల్గొని తమవంతుగా సహాయ సహకారాలను అందించారు. గురుస్వామితో పాటు బండపల్లి ప్రకాష్ కలవల శివకుమార్ కలవల రాంకుమార్, వేలాది మంది అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజా సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సు ముఖ్య లక్ష్యమని తహసిల్దార్ సురేష్‌బాబు తెలిపారు. శుక్రవారం చిగిచెర్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజలు, రైతుల నుండి అర్జీలను స్వీకరించారు. తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు గాని స్థలం ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలతో పాటు తప్పక కేసు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తం 12 దరఖాస్తులు వచ్చాయని, త్వరలో పరిష్కారం చూపుతామని తెలిపారు. మండల సర్వే, ఎండోమెంట్ అధికారులు, వీఆర్వోలు, సర్వేయర్లు, ఫారెస్ట్ విభాగపు అధికారులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల దేవుడు అంబేద్కర్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కళాజ్యోతి కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైసీపీ ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు చౌడప్ప, దేవరకొండ రమేష్, కొనుతూరు గోపాల్, బడన్నపల్లి నరసింహులు మాట్లాడుతూ భారతదేశ గణతంత్ర రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞశాలి, న్యాయ కోవిదుడు అంబేద్కర్ సేవలను కొనియాడారు. అంబేద్కర్ చిన్నప్పటి నుంచి సమాజంలో వివక్షతకు గురై, మంచినీరు త్రాగాలన్న గ్రాసులో త్రాగనీయకుండా, దోసిలతో త్రాగి దప్పిక తీర్చుకున్నారన్నారు. పాఠశాలలో చిన్న వయసప్పుడు క్లాస్ రూమ్ బయట కూర్చుని విద్యాభ్యాసం చేసి విదేశాలలో లాయర్ పట్టా పొందిన మహనీయుడని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు నిజమైన దేవుడు అని తెలిపారు. కార్యక్రమంలో అజంతా కృష్ణ, గుజ్జాల బొమ్మన్న, నారాయణస్వామి, సాకే వెంకటేష్, శ్రీనివా సులు, కృష్ణమూర్తి, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు ప్రత్యేక బస్సు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణము, గ్రామీణ ప్రాంతాలలో అయ్యప్ప మాల ధారణ వేసిన భక్తుల కోసం ధర్మవరం ఆర్టీసీ డిపో నుండి శబరిమలకు ప్రత్యేకంగా బస్సులను నడుపుతున్నట్లు సత్యనారాయణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సుదీర్ఘ అనుభవం, నైపుణ్యం గల ఇద్దరు డ్రైవర్లను ఏర్పాటు చేశామని, ఐదు రోజుల ప్రయాణంతో కూడిన ప్యాకేజీ ముగ్గురు స్వాములకు ఉచితంగా ప్రయాణించడానికి వెసలపాటు కల్పించామన్నారు. కిలోమీటర్‌కి సూపర్ లగ్జరీ 57 రూపాయలు ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌కి రూ.62 ఛార్జి వసూలు చేస్తామని తెలిపారు. ఈనెల 15వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదర్శన కాణిపాకం గోల్డెన్ టెంపుల్ దర్శనార్థం ధర్మవరం ఆర్టీసీ డిపో నుండి ఈనెల 14వ తేదీ ఉదయం 6 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు రానుపోను చార్జీ రూ.1400లు మాత్రమేనని తెలిపారు. ఆన్‌లైన్‌లో గానీ బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో గాని సీట్లు రిజర్వేషన్ చేసుకోవాలన్నారు. వివరాలకు 6303151302, 9959225859కు గాని సంప్రదించాలని తెలిపారు.

గ్రామస్తుల సమస్యలు పరిష్కరించడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యం



విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జి హరీష్‌బాబు తెలిపారు. శుక్రవారం దర్శనమల గ్రామం సచివాలయ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది కలిసి ప్రజలకు సేవలు అందించారు. హరీష్ బాబు మాట్లాడుతూ, "గ్రీవెన్స్ డే" కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన పిటీషన్లన పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం హరీష్ బాబు దర్శనముల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి వైద్య సేవలను సమీక్షించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల విద్యా స్థితగతులను, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయుల క్షేత్ర సేవలు పాఠశాల పరిసరాలను పరిశీలించారు.

భూఅక్రమణలకు కేరాఫ్ చెన్నేకొత్తపల్లి

ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి : భూ అక్రమాలకు చెన్నేకొత్తపల్లి మండ లాన్ని గత వైసిపి ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్సుగా మార్చిందని ఎమ్మెల్యే పరి టాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని కనుముక్కల గ్రామం లో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆర్డీఓ మహేష్, తహశీల్దార్, ఇతర అధికారు లతో కలిసి హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అర్జీలు స్వీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రస్తావివాదాలు, పాస్ పుస్తకాలు, అన్నదమ్ముల మధ్య భూతగాదాలు, ఆన్ లైన్ లో రికార్డులు మార్చడం వంటి ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. ఇందులో భూకబ్జాల సమస్యలు కూడా రావడంతో వాటిపై వెంటనే విచారణ చేయాలని ఆర్డీఓ మహేష్ ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఒకరికి తెలియకుండా ఇంకొకరికి భూములు విక్రయించడం, ఆన్లైన్ లో రికార్డులు మార్చడం వంటివి ఎక్కువగా గత వైసీపీ హయాంలో చేశారన్నారు. ఇందులో విఆర్ఓ మహేశ్వర్ రెడ్డి పాత్ర ఎక్కువగా ఉందని, ఆయనపై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్డీఓ మహేష్ మాట్లాడుతూ విఆర్ఓ మహేశ్వర్ రెడ్డి పై ఇప్పటికే పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని.. తహసిల్దార్‌తో విచారణ కూడా చేయించామని... రిపోర్ట్ కలెక్టర్‌కు పంపామన్నారు. కచ్చితంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

రెడ్ బుక్ రాజ్యాంగం కొనసాగుతోంది

విశాలాంధ్ర-మడకశిర : దేశవ్యాప్తంగా అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైకాపా ఇన్‌చార్జ్ ఈరలక్కప్ప అభిప్రాయపడ్డారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీన వర్గాల పాలిట దేవుడయ్యారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, రాష్ట్ర కుంచుటిగా ఒక్కలిగా అధ్యక్షులు రంగే గౌడ్,మండల కన్వీనర్ రామిరెడ్డి,జడ్పీటీసీలు సరోజమ్మ గారి మూర్తి, భూతరాజ్, కళ్ళుమరి శ్రీరాములు,సత్యనారాయణ, పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామ సదస్సులు..

విశాలాంధ్ర- నంబులపూలకుంట: మండల పరిధిలో ఉన్న రైతుల భూ సమస్యలు, సరిహద్దులకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కోసమే "రెవెన్యూ గ్రామ సదస్సుల" కార్యక్రమం నిర్వహించబడుతున్నదని ఇంచార్జ్ తహసిల్దార్ దేవేంద్ర నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం గౌకనపల్లి గ్రామంలో రెవెన్యూ గ్రామ సమస్యలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుల నుండి పలు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఏళ్ల తరబడి భూ సమస్యలు నెలకొన్నాయని, వాటి పరిష్కారం కోసమే ఆయా గ్రామ పంచాయతీ లలోనే రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి అర్జీదారుడు తమ అర్జితో పాటు ఆధార్ కార్డు నకలును, ఫోన్ నంబరు తెలుపుతూ జతచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, మండల సర్వేయర్ జిలాని, ఇతర రెవెన్యూ సిబ్బంది, తెలుగుదేశం నాయకుడు పోల్‌రెడ్డి, పాల్గొన్నారు.

జీవానంద పాఠశాలకు ఈటీ టెక్ ఎక్స్ ట్రయల్ బి లేజర్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని జీవానంద ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు ఈటి టెక్ ఎక్స్ ట్రైల్ బి లేజర్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ 2024-25 అవార్డు కైవసం చేసుకుందని ఆ పాఠశాల డైరెక్టర్లు సంజీవరెడ్డి, శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మా పాఠశాల విజయాన్ని సాధించడం మాకెంతో గర్వంగా ఉందన్నారు. ఈ అవార్డు హైదరాబాదులోని హైటెక్ ఎక్స్‌లో డిసెంబర్ 6న డైరెక్టర్స్ సంజీవరెడ్డి కొలసాని శ్రీకాంత్ అందుకున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్నో వేల పాఠశాలల్లో టాప్ 25 స్టేట్ బోర్డ్ పాఠశాలలో మా సంస్థను గుర్తించి అవార్డు ప్రకటించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో ఎన్నో ఇన్నోవేటివ్ ప్రాక్టీసెస్ చేస్తోందని అందుకు గాను ఎక్సలెన్స్ అందుకోవడం జరిగిందని తెలిపారు. బెస్ట్ అకాడమిక్ ఎక్సలెన్స్ స్కూల్‌గా గుర్తింపు పొందడం పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. ఇన్స్పిరేషనల్ లీడర్‌షిప్‌లో ఎక్సలెన్స్, లైఫ్ స్కిల్ ఎడ్యుకేషన్ ఎక్స లెన్స్ విభాగాల్లో అవార్డు పొందినందుకు ఆనందంగా ఉందన్నారు. పాఠశాల ఇంత క్రమశిక్షణగా ఉండడానికి ప్రిన్సిపాల్ దాదా ఖలందర్‌కు డైరెక్టర్స్ రాధాకృష్ణ, నాగేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలకు అన్ని విధాలుగా సహకరిస్తున్న పిల్లల తల్లి తండ్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం : మంత్రి సవిత, ఎమ్మెల్యే సింధూర

విశాలాంధ్ర-కొత్త చెరువు: చిన్న సన్న కారు రైతులకు 90 శాతం రాయితీతో ప్రభుత్వం స్పింకర్లను అందిస్తోం దని, ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్ర బీసీ జౌళి శాఖ మంత్రి సవిత, సింధూరరెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో సుమారు 2758 రైతులకు 30 20 హెక్టార్లకు అవసరమయ్యే డ్రిప్పు స్పించర్లను శుక్రవారం మంత్రి సవిత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులమీదుగా అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వమని కొనియాడారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులకు ప్రభుత్వం రాయితీతో ఎలాంటి వ్యవసాయ పరికరాలు అందించలేదని గుర్తు చేశారు. రాయలసీమలో రైతాంగాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృఢ నిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు వ్యవసాయ పరికరాలు ప్రభుత్వ సబ్సిడీతో అందించేందుకు ఒక రైతుకు ఐదు ఎకరాల వరకు ఉన్న కనీసం నిబంధనలను 10 ఎకరాల వరకు పెంచేందుకు ముఖ్యమంత్రి మంచి నిర్ణయాన్ని తీసుకుంటారని తెలిపారు. రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుంటే నెల రోజుల్లోపు ఇంటి వద్దకు పరికరా లను పంపిణీ చేస్తామని తెలిపారు సత్యసాయి జిల్లాలో 30 లక్షల హెక్టార్ల కాను 3885.75 హెక్టార్ల విస్తీర్ణంలో 3504 మంది రైతులకు సూక్ష్మ సేద్య పరికరాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏపీఎంఐపి పిడి సుదర్శన్, ఏవో నటరాజ్, ఏపీఎంఐపి శాఖఇంజనీర్లు,టీడీపీ కన్వీనర్లు రామకృష్ణ, టౌన్ వల్లిపి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు , టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఏపీ ఎంఐపి పిడి సుదర్శన్‌పై మంత్రి సవితమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తచెరువు మార్కెట్ యార్డ్‌లో డ్రిప్పు, ఇరిగేషన్ పరికరాల పంపిణీ ఏర్పాట్లపై మంత్రి అసంతృప్తిని వ్యక్తం చేశారు. విషయాన్ని కనీసం రైతులకు తెలియజేయడంలో అధికారులు తీవ్రంగా విఫలమయ్యారని మండిపడ్డారు. పునరావృతమైతే చర్యలు తప్పవన్నారు.

ప్రభుత్వ రాజముద్రతో కొత్త పాసు పుస్తకాలు..

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

విశాలాంధ్ర-మడకశిర : గత వైకాపా ప్రభుత్వం అహంకారంతో తమ ఫోటోలను పాసు పుస్తకాలపై ముద్రించుకున్నారని కూటమి ప్రభుత్వం వాటిని రద్దు చేసి రాజముద్రతో కొత్త పాసు పుస్తకాలను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం చత్రం గ్రామపంచాయతీలో రెవిన్యూ సదస్సును అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ప్రజలు రెవిన్యూ సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజల సమస్యలను గాలికొదిలేసి రైతులను ఇబ్బంది పాలు చేసిందని అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతోందని తెలిపారు. డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని, భూ కొలతల్లో తేడాలు సర్వే నెంబర్ల మార్పులు, వారసత్వ పేర్ల నమోదు,సరిహద్దు సమస్య,తదితర సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ అర్జీలు అందిస్తే వెంటనే అధికారులు సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతారన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎక్స్ సర్పంచ్ పాండు నరసయ్య గౌడ్, ఎంపిటిసి నంజుండ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టుకు ధర్మవరం బాస్కెట్ బాల్ క్రీడాకారులు ఎంపికయ్యారని ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఈ నెల డిసెంబర్ 07 తేదీ నుండి 10వ తేదీ వరకు పశ్చిమగోదావరి జిల్లా మార్టూరు పట్టణంలో రాష్ట్ర స్థాయిలో జరిగే 10 వ సీనియర్స్ ఆంధ్రప్రదేశ్ బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ పురుష,మహిళ జట్ల నందు ధర్మవరం పట్టణానికి చెందిన ...సంజయ్.. పురుష సీనియర్ బాస్కెట్బాల్ జట్టు నందు స్థానం సంపాదించారు అని తెలిపారు. అలాగే మహిళల సీనియర్ బాస్కెట్బాల్ జట్టు నందు జి.కిరణ్మయి, బి.నీఖ్యశ్రీ, ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు నవంబర్ 24వ తేదీన అనంతపురం నగరంలోని స్థానిక ఎస్ఎస్‌బిఎన్ కళాశాల నందు జరిగిన సెలక్షన్స్‌లో వీరు ప్రతిభా చూపి, ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ఎంపికయ్యారని తెలిపారు. వీరి ఎంపిక పట్ల అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో స్థాయిలో వీరు రాణించి ధర్మవరం పట్టణానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు.ఎంపికైన క్రీడాకారులు శుక్రవారం రోజున బయలుదేరి పశ్చిమ గోదావరి జిల్లా మార్టూరు మార్టూరు పోటీలో పాల్గొంటారని తెలిపారు.

బాలికలు సంకల్పంతో ముందుకు వెళ్లాలి

– సీఐ శ్యామ్ రావు

విశాలాంధ్ర తాడిమర్రి : ప్రతి విద్యార్థిని సంకల్పంతో ముందుకెలితే ఉన్నత లక్ష్యాలు చేరుకోవచ్చని ముదిగుబ్బ గ్రామీణ సీఐ శ్యామ్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ముదిగుబ్బ గ్రామీణ సీఐ శ్యామ్‌రావు. తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి తాడిమర్రి కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న పరిస్థితిని బట్టి మంచి అవగాహన అలవాట్లతో బాగా చదవా లని తోటి విద్యార్థినులతో అక్క చెల్లెమ్మల వలె మెలగాలన్నారు. విద్యార్థినులు సెల్‌ఫోన్లు వాడకంపై చాలా జాగ్రత్త వహించాలని చిన్న వయసులోనే విద్యాభ్యాసంపై ప్రత్యేక దృష్టి ఉంచితే మంచి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి మాట్లాడుతూ బాలికలకు ఈ పాఠశాల ఒక దేవాలయం లాంటిదని, ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరూ తోడుగా ఉండాలని పరిసర ప్రాంతాలలో ఎవరైనా అనుమానితులుగా కనిపిస్తే వెంటనే మాకు తెలియజేయాలని సూచించారు. ప్రత్యేకంగా బాలికల మౌలిక వసతులపై భోజనంపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. తమ మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపించిన ఎస్సై కృష్ణవేణికి బాలికలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీవాణి ఎంఈఓ కృష్ణమోహన్ పాఠశాల టీచర్స్ పాల్గొన్నారు

బార్డర్ చెక్‌పోస్టులు పరిశీలించిన డీఎస్పీ

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలో పలు బార్డర్ చెక్‌పోస్టులను పుట్టపర్తి డీఎస్పి బి. విజయ్‌కుమార్, నల్లమాడ సిఐ నరేంద్ర రెడ్డి, గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కర్ణాటక రాష్ట్రం అతి సమీపంలో ఉన్నందున అక్రమ మద్యం ఆంధ్రకు తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ వెంకటనారాయణను ఆదేశించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో తనిఖీ చేసి రికార్డులను, లాకప్ గదులను, ప్రాపర్టీ రూమ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్లో సిబ్బంది ఎస్సై, ఇద్దరు కానిస్టేబుల్ మాత్రమే ఉన్నారని విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సుధాకర్, విజయభాస్కర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం..

విశాలాంధ్ర-గోరంట్ల: భారతదేశ రాజ్యాంగ నిర్మాత భారతరత్న ప్రపంచ మేధావి భారతదేశ మొదటి న్యాయశాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాల అభివృద్ధి ప్రదాత భీమ్‌రావు అంబేద్కర్ 68వ వర్ధంతిని గోరంట్ల వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ మేదర శంకర, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, ఎంపీటీసీ సోమశేఖర్, వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు ఓబుల్ కుమార్, వెంకటేష్, వానవోలు నారాయణ, కమ్మవారి పల్లి లక్ష్మీనారాయణ, చలపతి, చంటి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 07, డిసెంబర్ 2024

చెత్తను పవర్ స్క్రీనింగ్ చేసే వాహనాన్ని ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర - పెనుకొండ: మున్సిపాలిటీ పరిధిలో ఇళ్లు, దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర వ్యాపార, వాణిజ్య సంస్థల నుంచి రోజూసేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ నందు సేకరించిన చెత్తలోంచి ప్లాస్టిక్ వస్తు వులను 'రీ సైక్లింగ్'కి ఉపయోగపడేలా స్క్రీనింగ్ వాహనాన్ని ప్రారభించిన మంత్రి సవితమ్మ తడి చెత్తతో తయారైన ఎరువులను రైతులకు నర్సరీలకు సరఫరా చేస్తారు. రైతులకూ అందుబాటు ధరల్లో విక్రయిస్తారు. బయోగ్యాస్ ప్లాంట్ల నిర్వహణకూ వ్యర్థాలు సరఫరా చేస్తారు. సేక రించే చెత్తలో నుంచి వచ్చే ప్రతి వస్తువును తిరిగి వినియోగించేలా చేస్తారని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, శ్రీరామ్ యాదవ్ నాయకులు మాధవ నాయుడు, సూర్యనారాయణ, నారాయణస్వామి,శ్రీనాథ్ చౌదరి, దాదు,అధికారులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని స్థానిక కె హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం, విభాగాధిపతి, డా.బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.ఎస్.చిట్టెమ్మ, అధ్యక్షత వహించారు. అనంతరం చిట్టెమ్మ, షమీవుల్లవారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు డా.బి.ఆర్.అంబేద్కర్ నుండి ప్రపంచంలో ఎవరికి హానితలపెట్టలేదని, భారతదేశ ప్రజలు విద్యా, సామాజిక, అర్థిక, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి అహర్నిశలు కృషి చేశారని, తన కుటుంబాన్ని త్యాగం చేసిన మహానుభావుడని గుర్తు చేస్తు మనం కూడా అంబేద్కర్ ఆశయ, లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఎం.భువనేశ్వరి, ఎ.కిరణ్ కుమార్, ఎస్.పావని, పుష్పవతి,సరస్వతి, మీనా, బి. ఆనంద్, హైమావతి తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

మూలవిరాట్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాలకు ప్రత్యేక శాశ్వతంగా పూజలను అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ శ్రీనివాస్, కమిటీ మెంబర్లు, ఎండోమెంట్ ఆఫీసర్ నాగరత్నమ్మ, ఏఈ శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ఈవో నాగరత్నమ్మ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ వందల సంవత్సరాల కిందటి ఈ ఆలయం పునర్నిర్మానం తర్వాత ఆలయంలో ఈ మూలవిరాట్ విగ్రహాలను ప్రతిష్టించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి నాయకులు, ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. హరీష్ బాబుకు ఆలయ కమిటీ వారు ఘనంగా స్వాగతం పలికి వారి పేరిటన పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు ఇలా ప్రతీ వాహనాన్ని చెక్ చేశారు. గడచిన 24 గంటల్లో ఉల్లంఘనలపై 901 ఎం.వి కేసుల నమోదు చేసి రూ.2,31,150/- ఫైన్లు వేశారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 60, డ్రంకన్ డ్రైవ్ కేసులు 22 ఏటిఎంల భద్రతలో భాగంగా 173 ఏటిఎం సెంటర్స్ ను తనిఖీ చేశారు. అదేవిధంగా రాయదుర్గం, శింగనమల పోలీసులు 13 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రూ. 27,930/- నగదు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

రైతులు ఇన్సూరెన్స్ చేసుకోండి

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పప్పు శనగ సాగు చేసిన రైతులు ఎకరాకు 450 రూపాయలు చొప్పున ఫ్యూచర్ జనరలి ఇండియన్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ పేరుతో ఇన్సూరెన్సు చేసుకోవాలని, లోన్ తీసుకున్న రైతులు బ్యాంక్ లలో లోన్ లేని నాన్లోన్ రైతులు సిఎస్సి ద్వారా అప్లై చేసుకోవాలని,మొక్కజొన్న కి525 రూపాయలు , వేరుశనగ కి 480 రూపాయలుప్రీమియం ఫ్యూచర్ జనరలి ఇండియా ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ కి 15 డిసెంబర్2024 తేదీ లోగా చెల్లించాలని,అదే విధంగా ఎకరా కి వరికి 630 రూపాయలు డిసెంబర్ 31,లోగా చేసుకోవాలని, పప్పు శనగ కి ఎకరాకు రూ.30000, వరికి రూ.42000, జొన్నకి రూ.21000, మొక్కజొన్నకి రూ.35000, వేరుశనగ కి రూ.32000 భీమా కలదని, పంట సాగు ధ్రువ పత్రాన్ని ఆర్ బి,కె వ్యవసాయ సిబ్బంది చే పొందాలని,మిగిలిన వివరాల కొరకు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలన్నారు.

సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు

విశాలాంధ్ర-ఉరవకొండ: సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేశామని రైతులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని ఉరవ కొండ తాసిల్దార్ మహ బూబ్ బాషా తెలిపారు. శుక్రవారం ఉరవకొండ మండలం కోనాపురం గ్రామంలో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు సంబంధించిన ఎలాంటి సమస్య అయినా ఈ సదస్సులో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. భూమికి సంబంధించిన సమస్యలే కాకుండా గ్రామంలో ఏసమస్య ఉన్నా చెప్పాలనుకునేవారు అర్జీ రూపంలో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, డిప్యూటీ తాసిల్దార్లు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం రూపకర్త అంబేద్కర్

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : అతిపెద్ద లిఖిత రాజ్యాంగం, భారత రాజ్యాంగం రూపకర్త, భావితరాలకు ఆదర్శంగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ అని ఇన్చార్జి వీసీ ఆచార్య హెచ్. సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఎస్ కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం పరిపాలన భవనం లోని సెమినార్ హాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంటరానితనం వివక్షలపైపోరు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, స్వాతంత్ర్యోద్యమ దళిత నాయకుడు, వృత్తి రీత్యా న్యాయ వాది అని తెలిపారు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్, బోధ నేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..

విశాలాంధ్ర - తాడిమర్రి : మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు బండారు పెద్ద ఓబులేసు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ చేసిన సేవలు వివరించారు. ఈ కార్యక్రమంలో బండారు నాగభూషణ బండారు రామాంజనేయులు బిసరి లక్ష్మీనారాయణ మీసాల కేశవరెడ్డి చిన్న నరసింహుడు ఏజే నరసింహుడు గుజ్జల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడమే రెవిన్యూ సదస్సుల ధ్యేయం

విశాలాంధ్ర-కొత్తచెరువు : ప్రజల సమస్యల పరిష్కారం కోసమే టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన కొనసాగిస్తుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి, పేర్కొన్నారు. మండల పరిధి లోని ఇరగంపల్లి పంచాయతీలో సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ల జగన్ పాలనలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొని రా వల్ల రాష్ట్రంలో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని గుర్తు చేశారు. మన పూర్వీకుల ఆస్తుల కు సంబంధించిన రికార్డుల్లో వైసిపి పాలకుల పెద్దల ఫోటోలు ప్రచారం చేసుకున్నారే కానీ ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు మాసాల్లోనే సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేపడుతోందని పేర్కొన్నారు. గ్రామాల్లో రైతులకు ఎలాంటి భూ సమస్యలు లేకుండా చేయడానికి ఈ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ప్రజల నుంచి భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించి సంబంధిత నవీన్ అధికారులకు అందజేశారు వాటికి తక్షణ పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సోషల్ వెల్ఫేర్ డిడి శివ రంగ ప్రసాద్, తహసిల్దార్ నీలకంఠ రెడ్డి, సర్పంచ్ గంగ రత్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి సామ కోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ పవన్ కన్వీనర్ శ్రీనివాసులు టిడిపి నాయకులు జయరాం, గురప్ప, సుబ్రహ్మణ్యం, గురుమూర్తి, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాకే రోడ్లకు మోక్షం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో రోడ్లకు మోక్షం వచ్చిందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని బి.సి.కురుబ కాలనీలో రూ.10లక్షలు, పరిటాల రవీంద్ర బీ.సీ. కాలనీలో రూ.46లక్షలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. రోడ్డు నిర్మాణ నాణ్యతను తెలుసుకుని ఎప్పటిలోగా పూర్తవుతాయని ఆరా తీశారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో రహదారులతో పాటు రాష్ట్రంలోని ప్రధాన రహదారులన్నీ అధ్వాన్న స్థితికి చేరుకున్నాయన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణాలకు నిధులు విడుదల చేశారన్నారు. అలాగే రోడ్ల మరమ్మత్తులు కూడా చేపట్టారన్నారు.ఒక్క చెన్నేకొత్తపల్లి మండలంలోనే సుమారు రూ.3కోట్లకు పైగా నిధులు మంజూరు చేశారంటే.. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏవిధంగా పని చేస్తుందో అర్థమవుతోందన్నారు. నేడు జరగనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి హాజరు కావాలని మోడల్ స్కూల్, జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను ఆహ్వానించారు.

నేమకల్లులో రెవెన్యూ గ్రామసదస్సులు ప్రారంభం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామంలో రెవెన్యూ గ్రామసదస్సులు ప్రారంభించారు. తహశీల్దార్ మునివేలు అధ్యక్షతన ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. దీంతో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ భూ సమస్యలపై 19 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ మునివేలు తెలిపారు. గ్రామంలోని 75 సర్వే నంబర్లో దేవాలయభూమిని కొందరు అన్యాక్రాంతం చేశారని, ఇందిరమ్మ కాలనీలో రస్తాలు ఎవరికి వారిగా కబ్జాలుగా పాల్పడ్డారని సమస్యలు వచ్చినట్లు తెలిపారు. వీలైనంత త్వరగా సదస్సులోనే చర్చించి కొన్ని అక్కడికక్కడే సమస్యలను పరిష్కారం చేస్తామని తహశీల్దార్ తెలిపారు. ప్రజలు భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు అని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నబీరసూల్, సర్వేయర్ రవితేజ, వీఆర్వో సురేంద్ర,నాయకులు బెల్లి హనుమంతరెడ్డి, గాలి బసప్పలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రామ రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో శుక్రవారం ప్రత్యేక అధికారి రామాంజనేయులు, తహసిల్దార్ ప్రతాపరెడ్డి గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సదస్సు లో భాగంగా పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని 19 దరఖాస్తులు, పింఛన్లు మంజూరు చేయాలని 3 దరఖాస్తులు, తమ పొలంలోని మిగులు భూమిని పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని మూడు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. గుడిపాడు రెవెన్యూ సదస్సులో మొత్తం 25 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, రెవిన్యూ సిబ్బంది ,సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేడు చేపల చెరువుల వేలం

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని కరికెర పంచాయతీలో దాసరపల్లి, రాజ బండ, కరికెర, అలాగే రాళ్లపల్లి పంచాయతీలోగల మదిగుబ్బ చేపల చెరువులను వేలం నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శిలు దాదా ఖాలందర్, పరిపూర్ణ చారిలు తెలిపారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ కరికెర ఉదయం 11 గంటలకు మదిగుబ్బ 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలంపాటలో ఆసక్తి గల వ్యక్తులు పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చని అలాగే గ్రామ పంచాయతీకి ఎటువంటి బకాయిలు లేని వ్యక్తులు పాల్గొని తెలిపారు.

బదిలీ పోలీసులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ముదిగుబ్బ:ముదిగుబ్బ పోలీస్ స్టేషన్లో ఐదు సంవత్సరాలు నుంచి విధులు నిర్వహించి బదిలీ అయిన పోలీసులకు సిఐ శివరాముడు ,తోటి సిబ్బంది శాలువాలుకప్పి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా సిఐ శివ రాముడు మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు.

నేటి నుండి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ అనంతాచారి తెలిపారు. తహశీల్దార్ తన కార్యాలయంలో శుక్రవారం విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ... ఈనెల 7 నుంచి జనవరి 3 వరకు రెవెన్యూ సదస్సులు జరుగనున్నట్లు చెప్పారు. మొదటి రోజున తుమ్మల కుంట్లపల్లి, మిట్టపల్లి గ్రామాల్లో సమావేశాలు జరుగుతాయన్నారు. రైతులు తమ సమస్యలను రెవెన్యూ సదస్సు దృష్టికి తీసుకొచ్చి, పరిస్కరించు కోవాలన్నారు. రెవెన్యూ సదస్సు లకు సంబంధిత అధికారులు తప్పక హాజరు కావాలని తహశీల్దార్ తెలిపారు.

పలు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని ఆర్ డి టిఆఫీస్ కార్యాలయం నందు మరియు పలు గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు రైతుల నుంచి భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను తాసిల్దార్ నారాయణ స్వామి స్వీకరించారు.వీటిలో సగానికి పైగా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని 30 లేదా 60 రోజులలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూ టమి నాయకులు రమేష్ బాబు,తుమ్మల మనోహర్,సామల ప్రకాష్ నాయుడు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

గ్రామ సభ ద్వారా సమస్యలు పరిష్కారం



విశాలాంధ్ర-బుక్కపట్నం :గ్రామాలలో నెలకొన్న భూ రెవిన్యూ సమస్యల పరి ష్కారం కోసమే ప్రభుత్వము రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుందని తహశీ ల్దార్ షాబుద్దీన్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోనిక్రిష్ణాపురం గ్రామ ంలో రెవిన్యూ గ్రామసభలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలు,భూ సమస్యలు వంటి వాటిపై సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వము రెవెన్యూ గ్రామ సభలను పెట్టి ప్రవేశపెట్టిందని తెలిపారు. గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ నరసింహులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరవలేనిది

విశాలాంధ్ర - పెనుకొండ: పెనుకొండ మండల కేంద్రం నందు ప్రభుత్వం ఉన్నత పాఠశాల నందు తన సొంత ఖర్చులతో జూనియర్ లెక్చరర్ ఉమా శంకర్ విద్యా ర్థులకు మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైనటువంటి వంటగది,భోజన శాలను నిర్మించగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభు త్వ పాఠశాలలో తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైనటువంటి వంటశాలను 8 లక్షలతో ఖర్చు పెట్టి ఉమా శంకర్ తండ్రి బీసీ బాబయ్య తల్లీ అంజనమ్మ పేరు మీద వంటశాల నిర్మించడం శుభప్రదం అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఉమా శంకర్, కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అధికారులు నాయకులు కార్యకర్తలు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సుదర్శన, కన్వీనర్, శ్రీరామ్ యాదవ్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, మాజీ ఎంపీపీ చిన్న వెంకటరాముడు, రమణమ్మ, జయప్ప,పాల్గొన్నారు.

గుణేమోరబాగల్ గ్రామంలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని గుణేమోరబాగల్ గ్రామపంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం రెవెన్యూ సమస్యలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొని రైతుల నుండి భూములకు సంబంధించిన 2 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. త్వరలోనే సంబంధించిన క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు సమర్పించిన రైతుల సమస్యల పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ బిలాల్,మండల సర్వేయర్ పణికిషోర్, వి.ఆర్.ఓనేత్రావతి, గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడానికే రెవిన్యూ సదస్సులు

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని హొట్టేబెట్ట గ్రామ సచివాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ షేక్షావలి,స్పెషల్ ఆఫీసర్ డి.యల్.డి.ఓ శివ నారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న భూసమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపక్షం-ప్రభుత్వ లక్ష్యం అని తెలియజేస్తూ గతంలో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే కార్యాలయాల చుట్టూ తిరిగేలా ఉండేదని చాలా ఇబ్బందులు పడే వారన్నారు. అది గ్రహించిన ప్రభుత్వం ప్రజల వద్దకు అధికారులే వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా లక్ష్యం పెట్టుకునిందని అందులో భాగంగానే పంచాయితిలో భూ సమస్యను పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ గ్రామ సభలో వచ్చిన ఫిర్యాదులను మూడు నెలల్లోగా పరిష్కారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సమస్యలతో కూడిన వినతి పత్రాలు ప్రజలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సంజీవరాయుడు.మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్ప,మండల సర్వేయర్ కిరణ్,టిడిపి మండల పార్టీ కన్వీనర్ దాసిరెడ్డి,హెొట్టబెట్ట క్లస్టర్ ఇంచార్జ్ భరత్,నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బాలకృష్ణ,మండల కోఆర్డినేటర్ రామకృష్ణ యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్,రవికుమార్,టీడీపీ నాయకులు,గ్రామ పెద్దలు గ్రామపంచాయితీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జీవితకాల సభ్యత్వం నమోదు చేసుకున్న మారుతీ ప్రసాద్



విశాలాంధ్ర-అమరాపురం: తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెదేపా సభ్యత్వ నమోదు ను మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల్ తిప్పేస్వామి ఆదేశాల మేరకు అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్ లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ జీవితకాల సభ్యతమును నమోదు చేసుకున్నారు. మెంబర్షిప్ నంబర్ 88026877 తెలుగుదేశం పార్టీ అధిష్టానం పై ఎంతో నమ్మకం ఉంచి సీఎం చంద్రబాబు నాయుడు పై ఉన్న గౌరవంతో మరియు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలపై ఉన్న అభిమానంతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నట్లు అమరాపురం మండల కేంద్రంలో ఉన్న మారుతి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మారుతి ప్రసాద్ ను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు అభినందించారు. అమరాపురం మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో మారుతి ప్రసాద్‌ను శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, హిందూపురం పార్లమెంట్ మైనారిటీ నాయకులు దాదు, తెదేపా తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్, డీలర్ డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, రఘు యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : ప్రతి రైతు సమస్యను సకాలంలో పరిష్కరిస్తామని కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం మండల పరిధిలోని గోళ్ళ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. పలువురు రైతుల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారి వారి సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భాస్కర్,మండల అధ్యక్షులు వెంకటేశులు, గ్రామ సర్పంచ్ కవిత బుజ్జన్న వీఆర్వోలు,గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

గుండెపోటుతో లైబ్రేరియన్ మృతి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో లైబ్రరీయన్ గా పనిచేస్తున్న ఓబులేసు (36) గుండెపోటుతో మృతి చెందారు. మధ్యాహ్నం వరకు విధుల్లో ఉన్న ఓబులేసు సాయంత్రం అకస్మాత్తుగా కిందకు పడిపోయారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబసభ్యులు విషాదంలో మినిగారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు, మిత్రులు శోకసంద్రంలో మునిగారు.

అర్బన్ సీఐగా మహానంది

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ అర్బన్ సీఐగా మహానంది శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన సిఐను పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. పిటిసిలో బాధ్యతలు నిర్వహిస్తున్న సిఐ ను ఉన్నతాధికారులు ఉరవకొండకు బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ సురేష్ బాబును విఆర్‌ఓ వెళ్లారు. ఉరవకొండ మండలంలో శాంతి భద్రతలను కాపాడడానికి కృషి చేస్తానని నూతన సీఐ తెలిపారు.

తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాప్తాడు : నియోజకవర్గ కేంద్రం రాప్తాడు హైస్కూల్లో జరగనున్న తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరుకానున్నారు. ఈసందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకొస్తోందని ఇందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శనివారం ఉదయం 9గంటలకు రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలోని హైస్కూల్లో, అదేవిధంగా ఉదయం 11 గంటలకు రాప్తాడు జెడ్పీ హైస్కూల్లో జరిగే సమావేశానికి హాజరుకానున్నారు. ఒక పండుగ వాతావరణంలో ఈ సమావేశాలు జరుగుతున్నాయని ఈ సమావేశాల వలన తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకు కూడా అనేక విషయాలు తెలుస్తాయన్నారు. తమ పిల్లల చదువులు ఎలా కొనసాగుతున్నాయి... అలాగే పాఠశాలలో పరిస్థితులు ఎలా ఉన్నాయన్నది తెలుసుకోవచ్చన్నారు.

రెవిన్యూ సదస్సులో 62దరఖాస్తులు

విశాలాంధ్ర-అమరాపురం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సు అమరాపురం మండలం బసవన పల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటుచేయడం జరిగినది. ఇందులో రైతుల నుండి 58 దరఖాస్తులు వారి వారి సమస్యల పట్ల వివరించారు. ఉదయం 10 గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు రెవెన్యూ సదస్సు నిర్వహించగా రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను రెవెన్యూ సదస్సులో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి ప్రసాద్ స్పెషల్ ఆఫీసర్ నరసింహమూర్తి ఆర్ఐ విన్సెంట్ పాల్ వీఆర్వో శివన్న సర్వేయర్ పుట్టరజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువులు దూరం చేస్తున్న పంచాయితీ కార్యదర్శులు

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని కళాశాల, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఆధార్, బర్త్ సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు దాదాపుగా గత 40 రోజుల నుండి చదువులకు దూరమై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, సచివాలయ పంచాయితీ సెక్రెటరీల చుట్టూ తిరుగుతున్న కనికరం చూపించడం లేదని ఇలాగైతే మే నెల చదువుకోవాలని వారు మనోవేదనకు గురయ్యారు. సచివాలయ సెక్రెటరీ వద్దకు వెళితే, ఇక్కడ డ్యూటీ నాది కాదు వేరే సెక్రటరీలని, ఇంకొకరి పేరు, వారి దగ్గరికి వెళితే మరొకరు పేరు చెబుతున్నారే తప్ప లాయర్ లాటరీ, తాసిల్దార్, ఆర్ఐ, వీఆర్వో, ఆన్లైన్ సర్టిఫికెట్ అన్ని సవ్యంగా ఉన్న బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలంటే నేను అనంతపురంలో ఉన్నాను, కదిరిలో ఉన్నాను, పుట్టపర్తి లో ఉన్నాను అంటూ ప్రతిరోజు మమ్మల్ని చదువు కు దూరం చేస్తూ మమ్మల్ని కళాశాలకు పాఠశాలకు వెళ్లకుండా రేపు రా, మాపురా నేనెక్కడో ఉన్నానంటూ సమాధానాలు చెబుతూ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండలంలో మాలాంటి విద్యార్థులు అనేకమంది పంచాయతీ సెక్రటరీలు ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన చెందారు. అమడగూరు పంచాయతీ సెక్రెటరీ ఎవరో కూడా తెలీదని, ఫోన్ చేస్తే చంద్రశేఖర్ డ్యూటీ నాది కాదు మమత సెక్రట్రీ అని సమాధానం చెబుతున్నారు. మమత ఎవరో ఆమె విధులకు ఎప్పుడు హాజరవుతారో కూడా తెలియడం లేదని మేము గత నెల రోజుల నుండి తిరుగుతున్న ఆమె విధులకు హాజరు కావడం లేదన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారుల స్పంది ంచి విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యార్థులను ఇబ్బందులు పెడుతూ, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సెక్రెటరీలపై తగు చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు.